


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



సోమవారం 8 డిసెంబర్ 2025 5 పేజీలు


# రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచార పర్వం




## - ఓటర్ల ఇంటి వద్దకు సర్పంచ్ అభ్యర్థుల పయనం..

**సూర్య ఎల్లారెడ్డి**

రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం మొదలైంది. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి మండలంలో, 31 గ్రామపంచాయతీలో గాను, నాలుగు సింగిల్ నామినేషన్లు, ఏకగ్రీవం కావడంతో, 27 గ్రామపంచాయతీలో, 27 గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులకు సుమారు 88మంది, సర్పంచ్ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నట్లు 377 మంది వార్డ్ మెంబర్లకు దరఖాస్తు చేసుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో తాహెరా బేగం తెలిపారు.ఆదివారం ఉదయం నుండి అభ్యర్థులకు గుర్తింపు చిహ్నాలు రావడంతో ప్రింటింగ్ ప్రెస్ ల వద్ద సర్పంచ్ వార్డ్ మెంబర్ల అభ్యర్థులు కుప్పలు కుప్పలుగా తమ గుర్తులు గుర్తింపు పత్రాలను ప్రింటింగ్ ప్రెస్ వద్ద తీసుకొని,గ్రామాల్లోకి,వెళ్లి, ఇంటింటికి తమ గుర్తింపును చూపిస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం మొదలైంది. రెండో విడత విడత ఎన్నికలు జరిగే ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట, తాడ్వాయి సదాశివ నగర్ గాంధారి రామారెడ్డి రాజంపేట మండలాల్లో,ఎన్నికల్లో నిలిచిన అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపులు పూర్తి కావడంతో అభ్యర్థులు ప్రచారంపై దృష్టి సారించారు. పలువురు అభ్యర్థులు ముఖాముఖిగా తలపడుతున్నారు. కరపత్రాలు, వాల్ పోస్టర్లతో పనులు ప్రారంభించారు. కొందరు తమకు కేటాయించిన గుర్తులతో పాటు తమ ఫొటోలు ఉండే విధంగా భారీ బ్యానర్లు సైతం రెడీ చేసి గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో, కాలనీల వద్ద ఏర్పాటు చేస్తున్నారు.బరిలో నిలిచిన భవితవ్యం, ఓటర్ల చేతిలో,భద్రంగా ఉంది.గెలుపెవరిదోనోనని,ఆసక్తిగా కొనసాగిస్తున్నారు. 2లో

### పోలింగ్ విధులను

# సమర్ధవంతంగా నిర్వహించాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## - మోస్రాలో పీ.ఓల శిక్షణ తరగతులను సందర్శించిన అబ్జర్వర్..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎన్నికల్లో ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉండే పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు(పీ.ఓలు) సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. సాలూర మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులకు మలి విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్ పోలింగ్ విధులకు సంబంధించి కీలకమైన సూచనలు చేశారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని (మిగతా 2లో)



### అంగరంగ వైభవంగా ,కన్నుల పండుగగా

# అయ్యప్ప పడి పూజ కార్యక్రమం

## - కుటుంబ సభ్యులతో కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ స్వస్థలం DSN హెూమ్స్" వేదికగా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. శ్రీ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో "పడిపూజ మహెూత్సవాన్ని" బ్రహ్మశ్రీ బల్యపల్లి సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. పడిపూజ కోసం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్వస్థలం డి.ఎస్.ఎన్ హెూమ్స్ లో ప్రత్యేక వేదిక (మిగతా 2లో)





# రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచార పర్వం




**సూర్య ఎల్లారెడ్డి**

**- సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం...**

పంచాయతీ అభ్యర్థులు సోషల్ మీడియాల్లో తమకు కేటాయించిన గుర్తులతో పాటు ఎన్నికల్లో తమను గెలిపిస్తే చేసే పనుల చిట్టాను చక్కర్లు కొట్టిస్తున్నారు. ముఖ్యంగా ఇప్పటికే ఇప్పటికే ఆయా గ్రామాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకుంటున్న వాట్సాప్ గ్రూప్‌లను ఇందుకు వేదికగా మలచుకొని ఆన్‌లైన్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కొందరు రీల్స్ సైతం చేస్తూ పంచాయతీల్లో గెలుపు కోసం విభిన్న పంథా అనుసరిస్తుండడంతో పంచాయతీ పోరు రసవత్తరంగా మారింది. పట్టణాలు, నగరాల్లో,ఉన్న తమ పల్లె ప్రజలకు కూడా వాట్సాప్ ద్వారానే తమ గుర్తు, హామీలను పంపుతూ ఓట్లను అభ్యరిస్తూ నయా ట్రెండ్ సృష్టిస్తున్నారు. మరో ఐదు రోజులు మాత్రమే సమయం ఉండడంతో ఊర్లలో ఉన్న తమ బంధుగణంతో పాటు స్నేహితులతో గెలుపు మంతనాలు చేస్తున్నారు. కులాలు, యూత్ అసోసియేషన్ల వారీగా హామీలు ఇస్తూ సర్పంచ్ పీఠంతో పాటు వార్డు స్థానాలు గెలుచుకునేందుకు యత్నిస్తున్నారు.

**- గుర్తుల ప్రచారంపై స్పెషల్ ఫోకస్..**

పంచాయతీ ఎన్నికల సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తులను ప్రచారంలో స్పెషల్ ఫోకస్ చేయడంపై దృష్టి సారించారు. ఉంగరం, కత్తెర, ఫుట్‌బాల్, లేడీ పర్సు, టూత్ పేస్టు, చెత్తడబ్బా, నల్ల బోర్డు, బెండకాయ, బ్యాట్, తదితర గుర్తులను గుర్తుంచుకోవాలంటూ సర్పంచ్, వార్డు అభ్యర్థులు ప్రచారం మొదలు పెట్టారు. ఈ ప్రచారం అటు సోషల్ మీడియాలో ఇటు ప్రచారంలో హీట్ పుట్టిస్తోంది. కరపత్రాలు, వాల్ పోస్టర్లు, బ్యానర్లతోని పల్లెల్లో సందడి ఉంది. రెండవ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో ఈ ఆన్‌లైన్ ప్రచారం పతాక స్థాయికి చేరింది.

# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**(మొదటి పేజి తరువాయి)**

సూచించారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్న దృష్ట్యా, 10వ తేదీ ఉదయం 8.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యుషన్ సెంటర్లకు చేరుకుని, పోలింగ్ మెటీరియల్‌ను తీసుకోవాలని అన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. ఓటరు జాబితాను అనుసరిస్తూ ఓటర్లను నిర్ధారించి, వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతించాలని అన్నారు. ఓటరు ఐ.డీ, ఆధార్ కార్డులే కాకుండా ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి బ్యాలెట్ పత్రం పొందిన ఓటరు తప్పనిసరిగా ఆ పత్రాన్ని బ్యాలెట్ బాక్సులో వేసి ఓటు హక్కు వినియోగించుకునేలా నిశిత పరిశీలన చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క బ్యాలెట్ పత్రం కూడా బయటకు వెళ్లకూడదని కలెక్టర్ జాగ్రత్తలు సూచించారు. టెండర్ ఓటుకు ఆస్కారం లేకుండా పక్కాగా పరిశీలన జరపాలని సూచించారు. స్టేజ్–2 అధికారులు మినహా మిగతా మరెవరి వద్ద కూడా సెల్ ఫోన్లు ఉండకూడదని, పోలింగ్ కేంద్రం బయట సెల్ ఫోన్లను తీసుకుని భద్రపర్చేలా కౌంటర్ ఏర్పాటు చేయించాలని అన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి వెళ్లేందుకు అనుమతించాలని అన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను యధాతథంగా అమలు చేయాలే తప్ప, సొంత నిర్ణయాలకు తావు కల్పించకూడదని హితవు పలికారు. ఎన్నికల విధులలో అనవసర పొరపాట్లకు ఆస్కారం కల్పిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. కాగా, పోలింగ్ శాతం, ఓట్ల లెక్కింపు వివరాల ప్రకటనలో తొందరపాటు ప్రదర్శించకూడదని, పక్కాగా నిర్ధారణ చేసుకున్న తరువాతనే ఓటింగ్ శాతాన్ని, కౌంటింగ్ వివరాలను వెల్లడించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ లు నెలకొల్పి ఓటర్లకు సహాయపడేలా బీ.ఎల్.ఓలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఇదిలాఉండగా, మోస్రా మండల కేంద్రంలో పీ.ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాంప్రసాద్ లాల్ పాల్గొని సూచనలు చేశారు. శిక్షణ తరగతుల్లో స్థానిక అధికారులు, స్టేజ్ –2 రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ,కన్నుల పండుగగా అయ్యప్ప పడి పూజ కార్యక్రమం

**(మొదటి పేజి తరువాయి)**

ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు. DSNహోమ్స్ “ పరిసర ప్రాంతాలను వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించారు.పడిపూజ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ ధన్ పాల్. మణిమాలా దంపతులు తో పాటు సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. పడిపూజ మహోత్సవ వేడుకలను తిలకించడానికి అశేష సంఖ్యలో భక్తులుతరలివచ్చారు. పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తుల కోసం ఎమ్మెల్యే బిక్షప్రసద%శీ% ఏర్పాటు చేశారు. గురు స్వామి మాట్లాడుతూ “అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నిజామాబాద్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. హిందూ ధర్మా పరిరక్షణ కోసం పాటు పడే నాయకులు దొరకడం మన అదృష్టం. భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే కి, హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాను” అని పేర్కొన్నారు.

**- అయ్యప్ప స్వామి పడి పూజ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ-:**

ప్రియ భక్తబంధువులారా ఈరోజు పవిత్రమైన అయ్యప్ప స్వామి పడి పూజ సందర్భంగా మీ అందరికీ హార్దిక శుభాకాంక్షలు.. మన భారతీయ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపారం. సంస్కారం, సేవ, పరస్పర గౌరవం, ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లు. ఈ విలువలన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్లుగా నడిచిపోతోంది. ప్రపంచం మారినా, యుగాలు మారినా, మన కుటుంబ వ్యవస్థ మాత్రం ధర్మాధారంగా వెలుగుతూ వస్తోంది. అయ్యప్ప స్వామి భక్తి కూడా అంతే పవిత్రయ ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు 41 రోజుల దీక్షలోకి ప్రవేశిస్తారు. ఈ మాలధారణ అంటే కేవలం ఆచారం కాదు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతోసమాజం లో ఐక్యత,కుటుంబాల్లో ఆనందం,ప్రతి ఇంట్లో ఆరోగ్యం, సంపద, శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పాటిల్ ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి , బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి ,మల్లారం ఆశ్రమం పిఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్, గుండయ్య స్వామి, గజవాడ ఆగమయ్య స్వామి, య%శీ%సాని రవీందర్ స్వామి, పార్షి రవీందర్ స్వామి, చెన్న గంగరత్నం, అసద్ గంగాధర్, ప్రకాష్ రెడ్డి స్వామి, లాబిశెట్టి శ్రీనివాస స్వామి, మంచాల జ్ఞానేంద్ర స్వామి, ధన్ పాల్. వంశీకృష్ణ స్వామి, ధన్ పాల్. ఉదయ్ , ధన్ పాల్. ప్రణయ్ , ధన్ పాల్. వినయ్ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ , బీజేపీ నాయకులు, ప్రముఖులు, జిల్లా అధికారులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు...

# అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేసి చూపిస్తా

**- సర్పంచ్ బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి దుబ్బని శ్రీకాంత్**

**సూర్య రాజంపేట**



ఒక్క సారి అవకాశం ఇవ్వండి తాను అభివృద్ధి చేసి చూపిస్తానంటూ యువతను కలుపు కుంటూ ముందుకు దూసుకు పోతున్నారు. రాజంపేట గ్రామపంచాయతీ అభ్యర్థి బీఆ ర్ఎస్ పార్టీ బలపరిచిన యువ నాయకుడు దుబ్బని శ్రీకాంత్. అభివృద్ధి లక్ష్యంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్న సంక ల్పంతో తాను స్థానిక సంస్థల ఎన్నికలలో రాజంపేట అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనకు అవకాశం ఇస్తే తాను అన్ని రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. గతం ఎంతమందికి ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికీ ఇంకా అభివృద్ధికి నోచు కోలేదని కామారెడ్డి ద్రానికి అతి తక్కువ దూరం గల మండలం బాటుకు గురైందని తాను గెలిస్తే నూతన మండల అభివృద్ధికి అన్ని రకాలుగా అండగా ఉండి తన లో జిల్లాకేం వెనక వంతు కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నారు. అన్నా అంటే నేనున్నానంటూ అన్ని వర్గాలకు సమన్యాయం కల్పించుకుంటూ అందరి సహకారంతో ముందుక దూసు కెళ్తానని తనకు అవకాశం ఇచ్చి అభివృ ద్ధికి కృషి చేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ ఆశీర్వా దంతో అడుగులు ముందుకు వేస్తూ మీముందుకువచ్చానంటూ ఓట్లను అభ్యర్థిస్తు న్నారు.ఎంతోమందికి ఎన్నో రకాలుగా అవకాశం ఇచ్చారని, తనకుఒక అవకాశం ఇచ్చి తానేంటో చూ పించి ఒక మార్గదర్శకం గాగ్రా మాన్ని నిలబెడతా నని తెలిపారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందా లంటే టూత్ పేస్ట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతున్నారు.



# ఆదరించి గెలిపిస్తే.. ఆడబిడ్డలకు అండగా ఉంటా

**సూర్య రెంజల్**

ఆదరించి సర్పంచ్ ఎన్నికల్లో సర్పం గా గెలిపిస్తే ఆడబిడ్డలకు అండగా ఉంటానని సర్పంచ్ అభ్యర్థి భాను చందర్ అన్నారు. ఆదివారం మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి,గెలిపించాలంటూ ప్రచారాన్ని చేపట్టారు. గ్రామంలోని ఆడబిడ్డలకు అండగా ఉంటానని, కుటుంబంలో ఆడపిల్ల పుడితే మరియు ఆడపిల్లకు పెళ్లి జరిగినట్లయితే 5,116ల రూపాయలను అందిస్తానన్నారు. మాజీ సర్పంచ్ మోహన్ కూడా మంచి అభ్యర్థిని గెలిపించినట్లయితే తన తరపున గ్రామంలోని ఆడపిల్లల పెండ్లికి పుస్తెమట్టలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా షబానా బేగం ఎన్నికల ప్రచారం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ స్థానానికి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షబానా బేగం తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మహిళలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ తనకు సర్పంచిగా ఒకసారి అవకాశం కల్పిస్తే పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ఓటర్లు కొత్తవారికి అవకాశం కల్పించాలని, మద్యం డబ్బులకు లొంగకుండా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తానని ఆమె ఓటర్లకు వివరించారు. పట్టణంలోని అన్ని వర్గాల నుండి తనకు మద్దతు లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ సలాం, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో రెండవ విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండవ విడత ఎన్నికలు జరుగనున్న మండలాల పోలింగ్ సిబ్బంది మలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ సమక్షంలో నిర్వహించారు ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. నిజామాబాద్ రెవెన్యూ డివిజన్



లోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుండి మినహాయింపు కల్పించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 1476 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలు జరుగనుండగా, 20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు.

## స్టాపర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ స్టాపర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నిజామాబాద్ స్టాపర్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ అధ్యక్షతన ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగింది.ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా అసోసియేషన్ అధ్యక్షునిగా కొనసాగుతున్న కర్క రమేష్ ప్రస్తుతం వాడి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నాడు. దీంతో కమిటీని మార్పు చేయాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు అసోసియేషన్ అధ్యక్షులుగా గుండాజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా హైమాద్, కోశాధికారిగా కిషోర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా హరికృష్ణ, ఉపాధ్యక్షులుగా సదానంద్, కొక్కు రవికుమార్, జెంట్ సెక్రెటరీగా కొట్టురి ప్రమోద్ ,గౌరవ అధ్యక్షులుగా కొట్టురు శ్రీనివాస్, సలహాదారులుగా మల్లెపూల నరసయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఏడాది కాలం పాటు కొనసాగించేలా కమిటీ నిర్ణయం తీసుకుంది. అనంతరం నూతన కమిటీని అసోసియేషన్ సభ్యులు శాలువాలు, పూలదండలతో సన్మానం చేసి అభినందించారు. ఈ సమావేశంలో బ్యాగరి శ్రీనివాస్, తంగేళ్ల ప్రకాష్, రోండ్ల శ్రీనివాస్ రెడ్డి, మల్లెపూల నవీన్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే పథకాలు అమలు అవుతాయి

**కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కాంగ్రెస్ ను ఓడిస్తేనే పథకాలను అమలు చేస్తారని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని 19,22 వార్డులకు చెందిన పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి వచ్చినవారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. పట్టణ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు యువకులు బి.ఆర్.ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, హనుమండ్లు, సమీర్, మున్నా, షకీల్, తదితరులు పాల్గొన్నారు

## ఆటో బతుకుల రాష్ట్ర సభ విజయవంతం కోసం ప్రచారం వేగం

**సూర్య బాన్సువాడరూరల్.**




వర్ని మండలంలో ఈ నెల 9వ తేదీన జరగనున్న ఆటో బతుకుల రాష్ట్ర సభ విజయవంతం కోసం ప్రచార కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి.మండల పరిధిలో ప్రతి గ్రామంలో, ప్రతి చౌరస్తాలో ప్రచారం మరింత ముమ్మరమైంది.రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు మందరవికుమార్, కామారెడ్డి జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు ఉమర్ ఖాన్ నేతృత్వంలో ప్రత్యేక ప్రచార బృందం ద్విచక్ర వాహనాలపై విస్తృతంగా పర్యటిస్తోం ది. ఆటో డ్రైవర్ల సమస్యలు,సంక్షేమం,భవిష్యత్ పోరాటాలపై అవగాహ న కల్పిస్తూ 9న జరిగే సభకు భారీగా హాజరుకావాలని పిలుపు నిస్తున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు, వార్షిక ఆర్థిక సహాయం,భద్రతా చర్యలు వంటి ప్రధాన అంశాలపై రాష్ట్ర సభలో తీర్మానాలు తీసుకుంటామని తెలిపారు. ఆటో కార్మికుల హక్కుల కోసం ఈ సభ చారిత్రాత్మకంగా నిలుస్తుంది అని పేర్కొ న్నారు.మండలవ్యాప్తంగా యువత,ఆటోయూనియన్ సభ్యులు, స్థానిక నాయకులు ప్రచార బృందానికి తోడుగా నిలుస్తున్నారు.పోస్టర్ల అతికింపు, వాహనాల పై ప్రచారం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ సభకు మరింత ఊపు తీసుకొస్తున్నారు.

## ఉప్లూర్ నల్ల చెరువులో మొసలి కలకలం

**సూర్య కమ్మర్ పల్లి**



మండలంలోని ఉప్లూర్ నల్ల చెరువు (ఊర చెరువు)లో ఆదివారం మొస లి కలకలం సృష్టించింది. గత కొంతకాలంగా నల్ల చెరువులో మొసలి ఉందన్న వదంతులు వ్యాపించిన నేపథ్యంలో పలువురికి మొసలి కనిపించడంతో గ్రామ ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. చెరువులోకి చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు ఇకపై చేపల వేటకు ఎలా వెళ్లడం అనే ఆందోళనలో మునిగిపోయారు. చెరువులో మొసలి కనిపించిందని కొందరు స్థానిక గ్రామ సోషల్ మీడియా గ్రూపులో వీడియోను పోస్ట్ చేశారు. గత సంవత్సర కాలంగా చెరువుల ముసలి ఉన్న సంగతి చెరువుగట్టు పై నుండి పంటతో టల్లోకి వెళ్లే రైతులు గాని చెరువులో చేపలు పట్టే మస్యకారులు గాని గుర్తిం చకపోవడం ఏంటని ఎవరికి అంతు పట్టడం లేదు. ప్రస్తుతం చెరువులో మొసలి దర్శనం ఇవ్వడంతో మత్స్యకారులు మాత్రం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలం ఏం తెలియకపోవడంతో చెరువులో చేపల వేట కొనసాగించామని, ఇప్పుడు మొసలి ఉందన్న విషయం తెలియడంతో చేపలు పట్టేందుకు వెళ్లాలంటే భయంగా ఉందని పలువురు మత్స్యకారులు తెలిపారు. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా పరిశీలిస్తామని తెలిపినట్లు మత్సకారులు పేర్కొంటున్నారు. అటవీ శాఖ సిబ్బంది మాత్రం త్వరగా చెరువులో ఉన్న ముసలిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకున్న ఉద్యోగులు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం ఎన్నికల విధులలో పాల్గొని ఉద్యోగుల సౌకర్యార్థం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో సర్పంచ్ అభ్యర్థులకు 31 మంది, వార్డు సభ్యుల కొరకు 24 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసినట్లు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు. మరో రెండు రోజులపాటు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

## బస్వాపూర్ లో బిఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

**సూర్య- బిక్కనూర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న సర్పంచ్, వాడు సభ్యుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బస్వాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మాసుల కృష్ణ తరపున ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాసుల కృష్ణ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సహకారంతో గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఓటర్లు తనకు అవకాశం కల్పించాలని, తాను సర్పంచ్ గా గెలిచిన తర్వాత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మద్ది స్వామి, పార్టీ నాయకులు అమరావతి సిద్ధిరాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుర్రి గోపాల్,బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బుర్రి రంజిత్ వర్మ, మాజీ ఎంపీటీసీ బాలా గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు గౌరీ గారి రాజిరెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బిక్షపతి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సరిత నరసింహారెడ్డి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ పెద్దబచ్చగారి నరసింహారెడ్డి సతీమణి సరిత ప్రచారంలో దూసుకుపోతున్నారు. గతంలో నరసింహారెడ్డి పట్టణంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, పట్టణంలో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ప్రచారం నిర్వహిస్తూ ప్రత్యర్థులకు అందనంత దూరంలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. సరితకు మద్దతుగా తన భర్త మాజీ సర్పంచ్ నరసింహరెడ్డి చాపకింద నీరుల కుల సంఘాల సభ్యుల మద్దతు కూడా గడుతూ, మరోవైపు కాంగ్రెస్ పార్టీ అసంతృప్తి నేతలను తన వైపునకు తిప్పుకోవడంలో సక్సెస్ అయ్యాడు. దీంతో గెలుపు తనదైనని పెద్దబచ్చగారి సరిత నరసింహారెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో సైలెంట్ ఓటింగ్ జరిగే అవకాశం ఉండడంతో పట్టణ ఓటర్లు తన వైపే ఉన్నారని చెబుతున్నారు. ఏది ఏమైనా ఈనెల 11వ తేదీన బిక్కనూర్ సర్పంచ్ భవితవ్యం తేలనుంది.

## నన్ను సర్పంచ్ గా గెలిపించండి సేవకుడిలా పనిచేస్తా

**-లింగంపేట్ సర్పంచ్ అభ్యర్థి కాశీఫ్**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మార్పు కోసం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా లింగంపేట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నన్ను లింగంపేట్ సర్పంచ్ గా గెలిపించే విదంగా ఆశీర్వదించి సేవ చేసే బాగ్యం కల్పించాలని లింగంపేట్ సర్పంచ్ అభ్యర్థి కాశీఫ్ మోహినొద్దీన్ ప్రజలను వేడుకున్నారు.ఆయన ఆదివారం లింగంపేట్ మండల కేంద్రంలోని వివిధ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలతో మాట్లాడారు మీ అండదండలతో పుట్టిన గడ్డ, ఊరు రుణం తీర్చుకునేందుకు,ఈనెల 14 న జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటేసి నన్ను భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెల్పించాలని కోరారు.నన్ను మీరు సర్పంచ్ గా గెలిపిస్తే మీ నాయకుడిగా కాకుండ సేవకుడిలా పనిచేస్తు లింగంపేట్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెల్తానన్నారు.మీరు పిలిస్తే పలికే విదంగా అందుబాటులో ఉంటు పాలన పరంగా ఎలాంటి లోటు పాట్లకు,అక్రమాలకు తావివ్వకుండ ప్రజలకు జనరంజక పాలన అందిస్తూ అభవృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ప్రచారం నిర్వహించారు.వీరి వెంట కాంగ్రెస్ నాయకులు,యువకులు గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను తుక్కుతూక్కుగా ఓడిస్తేనే పథకాలు అమలు అవుతాయి..!

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 19 , 22వ వార్డు చెందినటువంటి యువకులు కార్యకర్తలు ఈరోజు బీఆర్ఎస్ లో చేరడం జరిగింది ... ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గారు పార్టీ కండువగా కప్పి టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు



19 వ వార్డు 22 వార్డులో మొత్తం సుమారు 30 నుండి 40 మంది యువకులు స్వచ్ఛందంగా చేయడం జరిగింది. సర్పంచి ఎన్నికలలో జబర్దస్త్ గా ప్రచారం చేసి బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ కార్య కర్తలను ఉద్దేశించడం జరిగింది.

# భవిష్యత్తు బిజెపి దే.....స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపు

**- బిజెపి రాష్ట్ర నాయకులు పైడి.ఎల్లారెడ్డి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి దేవివిహార్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ గ్రామాన బిజెపికి ఆదరణ పేరిగిందని అన్నారు. గ్రామాల్లో యువత గ్రామ ముందుకు వచ్చి బిజెపి అభ్యర్థులుగా సర్పంచులుగా వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు స్వచ్ఛందంగా వచ్చి పోటీలో నిలబడ్డారని ఆయన అన్నారు. యువత బిజెపిని కోరుకుంటు ఉందని అన్నారు. సర్పంచులు కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎక్కువ బిజెపికి సంబంధించిన అభ్యర్థుల గెలుపు ఖాయమని అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న పథకాలను గ్రామస్థాయిలో ప్రజలు గ్రహిస్తున్నారని అందుకే బిజెపికి ఆదరణ పెరిగిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో సైతం రాష్ట్రంలో బిజెపి గెలుపు ఖాయమని అన్నారు. ప్రస్తుతం ఉన్న నాయకులు స్థానిక సమస్యలపై స్పందించడం లేదన్నారు. ప్రజలు కోరుకున్న సమస్యలను పరిష్కరించినప్పుడే నాయకులు అవుతారన్నారు.



నాయకులను నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే వారికి సరియైన న్యాయం చేయడంలో నాయకులు వీపల మవుతున్నారని అన్నారు. కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజక వర్గాల్లో కేకే వై రోడ్డు నిర్మాణానికి కేంద్రం నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అందువల్లే గత ఎన్ని సంవత్సరాలుగా నిధులు మంజూరైన పనులు సాగడం లేదన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని యువత గ్రహించారని అందుకే బిజెపి కి గ్రామస్థాయిలో ఆదరణ పెరిగిందన్నారు.

## బస్వాపూర్ లో బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య పోటీ

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామ సర్పంచ్ స్థానానికి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు మద్దతు తెలిపిన అభ్యర్థిగా మధ్య హెూరా హెూరి పోరు నడుస్తుంది. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ స్వగ్రామంలో ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలనే ఉద్దేశంతో పార్టీ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ తుడుం పద్మ స్వామిని నిలబెట్టి పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు గ్రామంలో మాకం వేసి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.బిఆర్ఎస్ పార్టీ తరఫున పార్టీ సీనియర్ నాయకుడు మాసుల కృష్ణకు అవకాశం కల్పించి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐకమత్యంతో మాసుల కృష్ణను గెలిపించేందుకు కృషి చేస్తున్నారు. సర్పంచ్ స్థానం ఎస్సీ జనరల్ కు కేటాయించడంతో ఇరు పార్టీల నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కుల సంఘాల నాయకులను కలుస్తూ, యువజన సంఘాల నాయకులను కలుస్తూ హామీల వర్షం కురిపిస్తున్నారు. ఇద్దరి మధ్య గట్టి పోటీ నెలకొనడంతో ఎవరు గెలుస్తారో చెప్పలేని పరిస్థితి నెలకొంది. దీంతో బస్వాపూర్ స్థానంపై జిల్లాలోని రెండు పార్టీల నాయకులు ఆసక్తిగా చూస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

**సూర్య వేల్పూర్**

స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. వేల్పూర్ మండలంలోని స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి 18 సర్పంచ్ స్థానాలకు గాను 71 మంది నామినేషన్లు వేసినట్లు మండల అభివృద్ధి అధికారి బాల్ కిషన్ తెలిపారు. అలాగే వార్డు సభ్యులు పోటీకి 150 స్థానాలు ఉండగా 367 మంది నామినేషన్ వేసినట్టు తెలిపారు. తదనంతరం స్క్రూటీని కార్యక్రమం ఉంటుందని అనంతరం ఉపసంహరణ 9 వ తేదీ న ఉపసంహరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు.

## ఘనంగా సంత మల్లన్న రథోత్సవం

**సూర్య వేల్పూర్**



అంక్సాపూర్ లోని సంత మల్లన్న జాతరలో మొదటి రోజు అయిన ఆదివారం సంత మల్లన్న స్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటగా రథానికి బంతిపూలతో కూడిన తొట్లేలను అలంకరించి తమ కోరికలను నెరవేర్చలని రథానికి కట్టి ఊరేగింపుగా గుట్టపైకి తీసుకువెళ్లారు. సాంస్కృతిక కార్యక్రమాలతో సన్నాయి డబ్బులతో టపాసులు కాలుస్తూ అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిగింది.

## కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి ని కలిసి బిజెపి నాయకుడుడా. పైడి ఎల్లారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన డాక్టర్ పైడి ఎల్లారెడ్డి మాట్లాడా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ పైడి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎల్లారెడ్డిఉదయం కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డిని హైదరాబాద్ లో తన నివాసంలో డా"పైడి ఎల్లారెడ్డి కలిసి..ఎల్లారెడ్డి లో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల పరిస్థితులను వివరించారు... అనంతరం అంతే త్వరలో జరగనున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎంపిటిసి జెడ్పిటిసిపార్టీ గుర్తులపై జరిగే ఎనికల్లో గ్రామ స్థాయిలో ఎన్నికల్లో ఎలా ముందుకు వెల్లలో కేంద్రమంత్రి ఎల్లారెడ్డి కి నిర్దేశించారు...కేంద్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో.. జరుగుతున్న సంక్షేమ పథకాలైనా గ్రామీణ సడక్ యోజన, ముద్రలోన్, రేషన్ బియ్యం లో కేంద్రం వాట, బీమా సౌకర్యాలు తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతలు అందరూ కలసి కట్టుగా.. కృషి చేయాలని ఎల్లారెడ్డికి సూచించారు.

## అంగరంగ వైభ వంగా
## శ్రీ సరస్వతి మహా క్షేత్రం తొమ్మిదవ వార్షికోత్సవం

**-భారీ సంఖ్యలో హాజరైన భక్తులు**

**- కన్నుల పండుగ గా 9వ వార్షికోత్సవ వేడుకలు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇలిచిపూర్ అడ్లూరు శివారులో గల శ్రీ సరస్వతి మహా క్షేత్రం 9వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఈ యొక్క వేడుకల్లో తీర్థప్రసాదాలు తీసుకొని అన్న ప్రసాద వితరణ కొనసాగించడం జరిగింది. ఆలయ పూజారులు దత్తు రావు, పాండే ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నిర్మత పార్శి విఠల్ పటేల్ గారు మరియు ముఖ్య అతిథులు మనోహర్ శర్మ ,, గంగవరం ఆంజనేయ శర్మ , ప్రకాష్ , జగదీశ్వర్నా, వెంకటేశం ,రాయణరెడ్డి దేవసేన పటేల్, రాధా కిషన్ రెడ్డి, సిద్ధ గౌడ్, మహేష్, రాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మనిదీపేశ్వరీ అమ్మవారి పూజలు

**- భక్తులతో రద్దీగా మారిన 'మణిదీపం'**

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగర శివారు బి ఎల్ ఎన్ గార్డెన్ దగ్గరలో గల 'మణిదీపం' లోగల మనిదీపేశ్వరీ అమ్మ వారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకు భక్తులతో మణిద్వీపం దీపం కిటికీటలాడింది.. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి సేవలొ పాల్గొన్నారు.. భక్తులకు తమ కోరికలు నెరవేరడంతో అమ్మవారి సేవలో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అమ్మవారిని దర్శించుకోవాల్సిన వారు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుండి 8 గంటల వరకు సోమవారం నుండి శనివారం వరకు అమ్మవారి దర్శనం దర్శించుకోవచ్చు. అలాగే ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12:00 వరకు మరల ఉదయం 9 గంటల నుండి 12:00 వరకు, సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు అమ్మవారి దర్శించుకోవచ్చు. ప్రతినెల మొదటి శు క్రవారం అమ్మవారి దర్శనాలకు అనుమతించబడదు.

## భారతీయ జనతా పార్టీలో చేరిన మల్లుపల్లి యువకులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని మలుపల్లి గ్రామానికి చెందిన మాలే స్వామి, సర్పంచ్ అభ్యర్థి జెట్టి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో 34 మంది యువకులు ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇంచార్జి శ్రీధర్ రెడ్డి, కామరెడ్డి పట్టణ అధ్యక్షుడు మొటూరి శ్రీకాంత్,ఉప్పు లక్ష్మీపతి, మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, భూమేష్ యాదవ్, గడ్డమీది నరేష్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ బిజెపి నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ బిజెపి నాయకులు ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తుడుం భూషణం,బీజేపీ నాయకుడు ప్రస్తుత 1వ వార్డు మెంబెర్ గా పోటీలో ఉన్న గంగాధరి సిద్దరాములు తో పాటు పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధిరాములు, తుడుం స్వామి పార్టీ నాయకులు ఉన్నారు.

## సునీల్ రెడ్డి ని కలిసిన సంఘ సభ్యులు

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం పడగల గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు సునీల్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శాలువ కప్పి సన్మానించారు పడగల్లోని అభివృద్ధి కార్యక్రమాలపై సునీల్ రెడ్డి ఆరా తీసి త్వరలో అభివృద్ధి కార్యక్రమాల మంజూరుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి విన్నవిస్తానని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు రాజముత్యం, తలారి జాన్, నల్ల రాజు, రమణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ ఎన్నికల్లో సైతం రాష్ట్రంలో బిజెపి గెలుపు ఖాయం

**- బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలోని దేవి విహార్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ గ్రామాన బిజెపికి ఆదరణ పెరిగిందని అన్నారు. గ్రామాల్లో యువత ముందుకు వచ్చి బిజెపి అభ్యర్థులు సర్పంచ్లుగా వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు స్వచ్ఛందంగా వచ్చి పోటీలో నిలబడ్డారని ఆయన అన్నారు. యువత బిజెపిని కోరుకుంటున్నాను అభిప్రాయం వ్యక్తం చేశారు. సర్పంచులు కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎక్కువ బిజెపికి సంబంధించిన అభ్యర్థుల గెలుపు ఖాయమని అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న పథకాలను గ్రామస్థాయిలో ప్రజలు కీర్తిస్తున్నారని అందుకే కీర్తిస్తున్నారనిబిజెపికి ఆదరణ పెరిగిందన్నారు.కాంగ్రెస్ టిఆర్ఎస్ లను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో సైతం రాష్ట్రంలో బిజెపి గెలుపు ఖాయమని అన్నారు. ప్రస్తుతం ఉన్న నాయకులు స్థానిక నాయకులు సమస్యలపై స్పందించడం లేదన్నారు. ప్రజలు కోరుకున్న సమస్యలను పరిష్కరించినప్పుడే నాయకులు అవుతారన్నారు. నాయకులను నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే వారికి సరియైన న్యాయం చేయడంలో నాయకులు



విఫలమవుతున్నారని అన్నారు.కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో కేకే వై రోడ్డు నిర్మాణానికి కేంద్రం నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపట్టడంలో నిర్లక్ష్యం వస్తుందన్నారు. అందువల్లే గత ఎన్ని సంవత్సరాలుగా నిధులు మంజూరైన పనులు సాగడం లేదన్నారు.బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని యువత గ్రహించాలని అందుకే బిజెపికి గ్రామస్థాయిలో ఆదరణ పెరిగిందన్నారు. గ్రామాల్లో బిజెపి ఊపందుకుందని బిజెపి ఎవరికి చెడు చేయదన్నారు. వర్షాకాలంలో భారీ వర్షాలతో కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గాలలో భారీ స్థాయిలో పంటలు నష్టపోయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి పర్యటించి నయా పైసా రైతులకు నయా పైసా నష్టపరిహారం అందించలేదని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ చదువుకున్నవాడని ప్రజలు నమ్మి గెలిపిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నాడని దుయ్యబట్టారు. టిఆర్ఎస్ నాలుగు స్తంభాల ఆట ఆడుతుందని పార్టీ కూలిపోయే దశలో ఉందన్నారు టిఆర్ఎస్ పార్టీ దారుణమైన స్థితిలో ఉందని కేటీఆర్ నోటిదురుసుతో పార్టీ నాశనం అయితుందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలతో పాటు రానున్న ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాల్లో అధిక స్థానాల్లో బిజెపి ప్రభుత్వం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.



## వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ గా భాశెట్టి నాగేశ్వర్

**సూర్య బీబీపేట్**

అరవపల్లి పురుషోత్తం కళ్యాణమండపం నిజామాబాద్ లో జరిగిన అంతర్జాతీయ వాసవి క్లబ్ జిల్లా V103A యొక్క 2026 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ గా బాశెట్టి నాగేశ్వర్, ప్రాంతీయ కార్యదర్శి మోటూరి శ్రీకాంత్, జోన్ చైర్మన్ గా తడుపుదురి నాగభూషణం, గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ వాసవి క్లబ్ కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్, జిల్లా గవర్నర్ నరాల శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు, ఇందులో బీబీపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ యాదగిరి, వాసవి మాజీ డిప్యూటీ గవర్నర్ విశ్వప్రసాద్, తాటిపల్లి రమేష్, కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం, సభ్యులు నంగునూరు చంద్రశేఖర్, బశెట్టి వెంకటేశం, నీల బైరయ్య, గాంధారి సిద్ధిరాములు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం కల్లెడ,మాక్లూర్ తదితర సమస్యాత్మక గ్రామాల్లో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్సైలు రాజశేఖర్,మొగులయ్య,తిరుపతి, యాదగిరిగౌడ్,గంగాధర్ పాటు 50 మంది పోలీసులు అదివారం కవాతు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఏసీపీ రాజావెంకట్రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఓటర్లందరూ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిం చారు.నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్ఐలు రాజశేఖర్,మొగులయ్య, తిరుపతి, గంగాధర్,యాదగిరి గౌడ్,ప్రత్యేక బలగాలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## తలసేమియా కరపత్రాలను ఆవిష్కరించిన గంజి రాజమౌళి గుప్తా

**- మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తాం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

హైదరాబాదు లోని ముషీరాబాద్ 2026 ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా ఈ రోజు తలసేమియా అవగాహనకు సంబంధించిన కరపత్రాలను ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్,ప్రముఖ సమాజ సేవకులు గంజి రాజమౌళి గుప్తా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గంజి రాజమౌళి గుప్తా మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో ఐవిఎఫ్ తెలంగాణ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు మెగా రక్తదానాలను మరిన్ని నిర్వహిస్తామని అంతేకాకుండా తలసేమియా వ్యాధి రాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని దీనిపైన రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. తల సేమియా చిన్నారుల కోసం నిరంతరమైన రక్తదాన కార్యక్రమాల నిర్వహిస్తూ వేలాదిమంది చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ఐవిఎఫ్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు వందనపు శైలేష్ గుప్తా,ఐవిఎఫ్ లీగల్ సెల్ చైర్మన్ కోటగిరి శ్రీధర్ లు పాల్గొనడం జరిగింది.

## అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులు.

**సూర్య మోపాల్**

ఒకే పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు బాలుడు, బాలిక, అదృశ్య%శీ% పై వారి తల్లి దండ్రుల పిర్యాదు మేరకు వేర్వేరు ఠాణాల్లో కేసులు నమోదయ్యాయి. నగరంలో నివాసం ఉంటున్న బాలిక ఓ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతుంది. పాఠశాలకు వెళ్లిన బాలిక తిరిగి ఇంటికి రాలేదని తల్లిదండ్రులు నాలుగో ఠాణాలో ఫిర్యాదు చేశారు. శనివారం పోలీసులు బడికి వెళ్లి బాలిక వివరాలు సేకరించి తోటి విద్యార్థినులతో మాట్లాడారు. మోపాల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలుడు అదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. శుక్రవారం పాఠశాలకు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్ళాడు. సాయంత్రం బడి ముగిసిన తిరిగి ఇంటికి రాలేదు. అతని కోసం స్నేహితులు, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. శనివారం మోపాల్ ఠాణాలో బాలుడి తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్వో సుస్మిత తెలిపారు.

## రాజంపేటలో సర్పంచ్ ఎన్నికల హీట్..

**- ఓటుు నోటుకు అమ్మకూడదన్న విజ్ఞప్తి.. - అనిల్ పటేల్...**

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల సందడి రోజురోజుకూ వేడెక్కుతోంది. “నువ్వా? నేనా?” అన్నట్టుగా అభ్యర్థుల మధ్య పోటీ కఠినంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాభివృద్ధి, ప్రజాసేవే ప్రధాన అజెండాగా ఉండాలి అనే మాట అందరికీ తెలిసినా, కొంతమంది అభ్యర్థులు డబ్బు శక్తితో ఓటును ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సేవ చేయగల, గ్రామానికి నిజమైన అభివృద్ధి తీసుకొచ్చే నాయకుడు గెలవాలని చాలా మంది ఓటర్లు అభిలాష వ్యక్తం చేస్తున్నారు. “సమాజం కోసం పనిచేసే వారినే మద్దతు ఇవ్వాలి” అని పెద్దలు సూచిస్తున్నారు. అయితే మరోవైపు, ఎన్నికల సమయంలో డబ్బులు పంచడం, ప్రలోభాలు చూపడం వంటి విషయాలు బయటకు రావడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. ఓటర్లు స్పష్టంగా చెబుతున్నారు “ఓటు నోటుకు అమ్మితే%ా% చివరికి నోటు అమ్ముకున్నట్టే అవుతుంది. ఐదేళ్ల భవిష్యత్తును ఒక రోజులో అమ్ముకోవద్దు.” సర్పంచ్ ఎన్నికలలో తమ ఓటు ఎంతో విలువైనదని, గ్రామ భవిష్యత్తును తీర్చిదిద్దేది ప్రజల ఓటే అన్న విషయం ప్రతి ఓటరు గుర్తుంచుకోవాలని రాజ్యాధికార పార్టీ అభ్యర్థి అనిల్ పటేల్ మాట్లాడుతూ ప్రజలను అభివృద్ధి, పారదర్శకత, ప్రజాసేవ వంటి అంశాలను ప్రధానంగా చూస్తేనే రాజంపేట బలమైన స్థానిక పాలనను పొందుతుందని గ్రామానికి మంచిది చేసే నాయకుడిని ఎన్నుకునే బాధ్యత తమదేనని, కాబట్టి డబ్బుకు లోనుకాకుండా నిజాయితీ గల అభ్యర్థిని గెలిపించాలని సూచించారు..



## శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు చదువులో కాకుండా ఆటల్లో ముందుంటారు

**సూర్య ఇందూర్**

శ్రీ చైతన్య పాఠశాల, వినాయక నగర్ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా ఆటల్లో కూడా ముందుంటారు అని పాఠశాల ప్రిన్సిపాల్ లత అన్నారు. నిజామాబాదు అర్బన్లో జరిగినటువంటి కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, పరుగు పంధ్యల్లో పాల్గొని, పరుగు పందెంలో మా పాఠశాల విద్యార్థి ప్రహస్య, (ఏడవ తరగతి) మూడవ స్థానంలో నిలిచిందని పాఠశాల ఏ. జి. యమ్. మహిపాల్ రెడ్డి,ప్రిన్సిపాల్ సిహెచ్. లతగౌడ్, డీన్ సుంకరి రాజ్ కుమార్, పి. ఈ. టి నిఖిత గౌడ్, పాఠశాల బృందం ఆనందం వ్యక్తం చేశారు.

## నాగిరెడ్డిపేటలో ఐదు ఉపసర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం

**సూర్య, నాగిరెడ్డిపేట్,**

గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మండలంలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. మండలంలో 27 గ్రామ పంచాయతీలకు గాను ఆరు గ్రామాల సర్పంచులు ఏకగ్రీవం అయ్యాయి. 5 ఉప సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఉప సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమైన గ్రామాలు అచ్చాయిపల్లి ఉపసర్పంచ్ గా కట్ట శ్రీనివాస్, పల్లె బొగుడ తాండ ఉప సర్పంచ్ గా ధనావత్ వనిత, మాసానిపల్లి ఉపసర్పంచ్ గా గంగరబోయిన దుర్గవ్వ, వెంకంపల్లి ఉపసర్పంచ్ గా ఆకిడి హనుమంత్ రెడ్డి, అక్కంపల్లి ఉప సర్పంచ్ గా శ్రీనివాస్ కొత్తపేట లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

## ఆదరించి గెలిపిస్తే..ఆడబిడ్డలకు అండగా ఉంటా

**సూర్య రెంజల్**

ఆదరించి సర్పంచ్ ఎన్నికల్లో సర్పం గా గెలిపిస్తే ఆడబిడ్డలకు అండగా ఉంటానని సర్పంచ్ అభ్యర్థి భాను చందర్ అన్నారు. ఆదివారం మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి,గెలిపించాలంటూ ప్రచారాన్ని చేపట్టారు. గ్రామంలోని ఆడబిడ్డలకు అండగా ఉంటానని, కుటుంబంలో ఆడపిల్ల పుడితే మరియు ఆడపిల్లకు పెళ్లి జరిగినట్లయితే 5,116ల రూపాయలను అందిస్తానన్నారు. మాజీ సర్పంచ్ మోహన్ కూడా మంచి అభ్యర్థిని గెలిపించినట్లయితే తన తరపున గ్రామంలోని ఆడపిల్లల పెండ్లికి పుస్తెమట్టలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.